ఆశ్చర్యకరుడు, ఆలోచనకర్త, బలవంతుడైన దేవుడు (యెషయా 9:6), విమోచన కర్త (రోమా11:26; 3:24; ఎఫెసీ 1:17; యెషయా 59:20). యేసే మార్గము, సత్యము, జీవము (యోహాను 14:6).

ఆరవదిగా యేసు జ్ఞానమందును, వయస్సునందును, మనుష్యుల దయయందును, దేవుని దయయందును పెరిగారు (లూకా2:52). ఆయన ప్రవక్త (అపొ.కా. 2:22, 23, 7:37). యాజకుడు (హెబ్రీ 2:17, 3:1, 4:14), రాజు (అపొ.కా.18:9; 19:19; ప్రక17:14, 19:16). యేసే మనకు తీర్పుతీర్చును (2 తిమో4:1; అపొ.కా.17:30,31), క్రీస్తు మన పాపముల నిమిత్తము తన పరిశుద్ధ రక్తాన్ని చిందించారు (మత్తయి26:26-29). ఆయన ప్రజలను పాపము నుండి రక్షించుటకు జన్మించారు (లూకా 2:11, 2పేతురు 3:9). ఆయన దుష్టులచేత సిలువ వేయబడి చంపించబడినను, యిష్టపూర్వకముగానే ఆయన తన ప్రాణమును నర్పించారు (యోహాను10:15-18; 15:3). ఆయన మృతులలో నుండి తిరిగిలేచుట ద్వారా దేవుని కుమారుడుగా మహిమా ప్రభావములతో నిరూపించబడెను (రోమా1:4; 1 కొరింథీ 15:1-22).

యేసు మరియ గర్భములో యుండగానే యోహాను తన తల్లియైన ఏలీసబెతు గర్భములో గంతులు వేసెను (లూకా 1:39-41). యేసుక్రీస్తును గూర్చిన వార్త వినిన వారందరు గంతులు వేయవచ్చును. అది మహా సంతోషకరమైన సువార్తమానము. క్రైస్తవులు కానివారు యేసు దేవుని కుమారుడని నమ్మాలి (యోహాను 8:24; అపొ.కా.8:37), తమ పాపముల విషయమై మారుమనస్సు పొందాలి, బాప్తిస్మము పొందాలి (అపొ.కా.2:38). అప్పుడు వారు క్రీస్తుసంఘముతో చేర్చబడుదురు (గలతీ 3:26,27). రక్షింపబడినవారు మరణ పర్యంతము నమ్మకముగా జీవించాలి. అప్పుడు వారికి నిత్యజీవ కిరీటము లభించును (ప్రక 2:10). బాలుడైన యేసును చూడడానికి తూర్పు దేశము నుండి వెళ్లిన జ్ఞానుల వలెయుండుము. ఎంత వ్యయప్రయాసములకైనా ఓర్చి ఆయనను కనుగొని, ఆజ్ఞలకు లోబడి, ఆయనను ఆరాధిస్తూ యుండుము!!

-జేమ్స్ పిల్‌గ్రమ్




# సత్యవాక్కు

పోస్టు బాక్స్ - 80, కాకినాడ

ఆంధ్రప్రదేశ్ - 533 001.

ఫోన్ : 0884-2363722, సెల్ : 98489 98547

ఎడిటర్ : జాషువా గూటం

క్రొత్త నిబంధన క్రైస్తవ పునరుద్ధరణ కొరకు

సంపుటి - 44 డిశంబరు- 2022 సంచిక -5


## క్రీస్తు యేసు యొక్క కథనము

“యేసుక్రీస్తుని దివ్యవార్తన యేదియని మీరడుగరే” యనే పాటను క్రీస్తుసంఘాలలో మను తరచు పాడుచుండుము. యేసుక్రీస్తుని దివ్య కథనము 12 అంశములలో క్లుప్తముగా మనం చెప్పుకోవచ్చును. వాటిని మనం ఇప్పుడు ధ్యానించుదాం.

1. తండ్రియైన దేవునితో ఆయన నిత్యము వున్నవాడు క్రీస్తుయేసు ఈ లోకములో అవతరించకముందు వాక్యమైన దేవునిగా తండ్రియైన దేవునితో నిత్యము నుండి యుండెను. తండ్రి వలె క్రీస్తుకు ఆది లేదు, అంతము కూడ యుండదు. తండ్రి వలె ఆయన దైవత్వము కలిగి యుండెను. “ఆదియందు వాక్యముండెను. వాక్యము దేవుని యొద్ద ఉండెను, వాక్యము దేవుడై యుండెను. ఆయన ఆది యందు దేవుని యొద్ద యుండెను, సమస్తమును ఆయన మూలముగా కలిగెను. కలిగియున్న దేదియు ఆయన లేకుండా కలుగలేదు” (యోహాను 1: 1-3). “ ఆ వాక్యము శరీరధారియై కృపాసత్య సంపూర్ణుడుగా మనమధ్య నివసించెను. తండ్రివలన కలిగిన అద్వితీయ కుమారుని మహిమ వలె మనము ఆయన మహిమను కనుగొంటిమి” (యోహాను1:14). (1 యోహా 1:1-3; మరియు కొలస్సు 1:13-18ని కూడ చదువుము).

**2. ఆయన కన్యకు జన్మించెను** : ఆరవ నెలలో గబ్రియేలను దేవదూత నజరేతు అను ఊరిలో దావీదు వంశస్థుడైన యోసేపు అను ఒక పురుషునికి ప్రధానము చేయబడిన కన్యక యొద్దకు దేవునిచేత పంప బడెను. ఆ కన్యక పేరు మరియు ఆ దూత లోపలికి వచ్చి ఆమెను చూచి, దయాప్రాప్తురాలా, నీకు శుభము; ప్రభువు నీకు తోడైయున్నాడవని చెప్పెను. ఆమె ఈ మాటకు బహుగా తొందరపడి, ఈ శుభవచన మేమిటో యని ఆలోచించుకొనుచుండగా దూత మరియా భయపడకుము, దేవుని వలన నీవు కృప పొందితివి. ఇదిగో నీవు గర్భము ధరించి కుమారుని కని ఆయునకు యేసు అను పేరు పెట్టుదువు. ఆయన గొప్పవాడై సర్వోన్నతుని కుమారుడనబడును. ప్రభువైన దేవుడు ఆయన తండ్రియైన దావీదు సింహాసనమును ఆయన కిచ్చును. ఆయున యాకోబు వంశస్థలను యుగ యుగములు ఏలును, ఆయున రాజ్యము అంతములేనిదై యుండునని ఆమెతో చెప్పెను. అందుకు మరియ నేను పురుషుని ఎరుగనిదాననే, యిదేలాగు జరుగునని దూతతో అనగా దూత పరిశుద్ధాత్మ నీమీదికి వచ్చును; సర్వోన్న తునిశక్తి నిన్ను కమ్ముకొనును గనుక పుట్టబోవు శిశువు పరిశుద్ధుడై దేవుని కుమారుడనబడును'' అని చెప్పెను (లూకా 1:25-35).

**3. ఆయున పాప రహిత జీవితము :** ఆయన "సమస్త విషయము లలో మనవలే శోధింపబడెను, ఆయన పాపములేని వాడుగా ఉండెను" (హెబ్రీ 4:5). ''ఆయనతో పాపము చేయ లేదు, ఆయన నోటను ఏ కపటము కనబడలేదు'' (1పేతరు 2:22, యెషయా 53:9).

**4. సాటి లేని ఆయన బోధలు** : "ఆ మనుష్యుడు మాటాలాడినట్లు ఎవడును ఎన్నడును మాటలాడ లేదనిరి" (యోహాను 7:46). యేసు చేసిన బోధలు బహు ఉత్కృష్టమైనవి, మహోన్నతమైనవి, అన్ని బోధలకు మించిన తేష్టమైనవి. ప్రజలు పాపముల నుండి ఎట్లు రక్షింపబడాలో, నిత్య పరలోకములో ప్రవేశించుటకు



ఎట్లు జీవించాలో ఆయన ప్రజలకు తెలియజేసారు. "ప్రభువా మేమెవరి యొద్దకు వెళ్లుదుము? నీవే నిత్య జీవపు మాటలు గలవారవు, నీవే దేవుని పరిశుద్ధుడవని మేము విశ్వసించరని యెరిగి యున్నామని" పేతురు పలికెను (యోహాను 6:68).

**5. పాప నివారణ చేయు ఆయన మరణము :** "అయితే దేవుడు మన యెడల తన ప్రేమను వెల్లడి పరచుచున్నాడు; ఎట్లనగా మనమిం కను పాపులమై యుండగానే క్రీస్తు మన కొరకు చనిపోయెను" (రోమా 5:8). "అంతేకాదు మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా మనము దేవుని యందు అతిశయపడుచున్నాము; ఆయున ద్వారానేమనము ఇప్పుడు సమాధాన స్థితి పొందియున్నాము'' (రోమా 5:11). "ఆయనే మన పాపములకు శాంతికరమై యున్నాడు. మన పాపము లకు మాత్రమేకాదు సర్వలోకమునకు శాంతికరమైయున్నాడు" (1 యోహాను 2:2).

**6. ఘనమైన ఆయన సమాధి:** "యేసు శిష్యుడైయున్న అరమతయి యోసేపు అను ఒక ధనవంతుడు సాయంకాలమైనప్పుడు వచ్చి పిలాతు నొద్దకు వెళ్లి, యేసు దేహమును తన కిమ్మని అడుగగా, పిలాతు దానిని అతని కప్పగింపనాజ్ఞాపించెను. యోసేపు ఆ దేహమును తీసికొని శు భ్రమైన నారబట్టలతో చుట్టి తాను రాతిలో తొలిపించుకొనిన కొత్త సమాధిలో దానిని ఉంచి సమాధి ద్వారమునకు పెద్దరాయి పొర్లించి వెళ్ళిపోయెను" (మత్తయి 27:57-60) "మొదట రాత్రివేళ ఆయన యొద్దకు వచ్చిన నీకోదేము కూడ బోళముతో కలిపిన ఆగరు రమారమి నూట యాబదిసేర్ల ఎత్తుతెచ్చెను. అంతట వారు యేసు దేహమును ఎత్తుకొని వచ్చి యూదులు పాతిపెట్టు మర్యాద చొప్పున ఆ సుగంధద్రవ్యములు దానికి పంపి బట్టలు చుట్టిరి" (యోహాను 19: 39, 40). ఇదంతయు దైవిక ప్రవచన నెరవేర్పుగా జరిగెను (యెషయా 53:9).

**7. విజయోత్సాహమైన ఆయన పునరుత్థానము :** ఆదివారమున తెల్లవారగనే యేసు సమాధి దగ్గరకు

వచ్చిన స్త్రీలతో దేవుని దూత, “ఆయన ఇక్కడలేడు, తాను చెప్పినట్లే ఆయన లేచి యున్నాడు; రండి ప్రభువు పండుకొనిన స్థలమును చూచి త్వరగా వెళ్ళి, ఆయన మృతిలలో నుండి లేచి యున్నాడని ఆయన శిష్యులకు తెలియ జేయుడి'' అని చెప్పెను (మత్తయి 28:6,7). క్రీస్తు యొక్క మరణము, సమాధి, పునరుత్థానములే సువార్త యొక్క వాస్తవములు అవన్నియు (పాత నిబంధన)లేఖనముల ప్రకారమున్నట్టివి (1 కొరింథీ 15:1-4).

**8. మహిమ గల ఆయన ఆరోహణము :** “ఈలాగున ప్రభువైన యేసు వారితో (అపొస్తలులతో మాటలాడిన తరువాత పరలోకమునకు చేర్చుకొనబడి దేవుని కుడిపార్శ్వమున ఆశీనుడాయెను” (మార్కు 16:19). “వారిని ఆశీర్వదించుచుండగా ఆయన వారిలో నుండి ప్రత్యేకింపబడి పరలోక మునకు ఆరోహణుడాయెను” (లూకా 24:51). “ ఈ మాటలు చెప్పి, వారు చూచుచుండగా ఆయన ఆరోహణ మాయెను. అప్పుడు వారి కన్నులకు కనబడకుండ ఒక మేఘము ఆయనను కొనిపోయెను” (అపొ.కా.1:9).

**9. మహిమాన్వితమైన ఆయన కిరీటధారణ :** “రాత్రి కలిగిన దర్శనము లను నేనింక చూచుచుండగా, ఆకాశమేఘారూఢుడై మనుష్య కుమారుని పోలిన యొకడు వచ్చి, ఆ మహావృద్ధుడగు వాని సన్నిధి ప్రవేశించి ఆయన సముఖమునకు తేబడెను. సకల జనులును, రాష్ట్రములను, ఆయాభాషల మాటలాడు వారును ఆయనను సేవించునట్లు ప్రభుత్వ మును మహిమయు, ఆధిపత్యమును ఆయన కీయబడెను. ఆయన ప్రభుత్వము శాశ్వతమైనది, ...దెన్నటికిని తొలగిపోదు, ఆయన రాజ్యము ఎప్పుడును లయము కాదు” (దానియేలు 7:13,14). యేసుప్రభువు యొక్క ఆరోహణము, రాజ్యాధిష్టానము మనోహరముగా ముందుగానే చిత్రీకరించబడని యిది ప్రవచనము! ఆయన రాజ్యమైన సంఘము ప్రతిష్టిం పబడిన దినమందు అపొ.పేతురు ఇట్లు ప్రకటించాడు: “మీరు సిలువ వేసిన ఈ యేసునే దేవుడు ప్రభువు గాను, క్రీస్తుగాను నియమించెను. ఇది ఇశ్రాయేలు వంశమంతయు రూఢిగా తెలిసికొనవలెనని చెప్పెను'' (అపొ.కా. 2:36).



**10. నిలుచుచయున్న ఆయన విజ్ఞాపన :** “నీతిమంతులుగా తీర్చు వాడు దేవుడే శిక్ష విధించువాడెవడు? చనిపోయిన క్రీస్తుయేసే. అంతేకాదు మృతులలో నుండి లేచిన వాడును దేవుని కుడిపార్శ్వమున ఉన్నవాడును మన కొరకు విజ్ఞాపనము చేయు వాడును ఆయనే” (రోమా...:34). “ఈయన తన ద్వారా దేవుని యొద్దకు వచ్చువారి పక్షమున విజ్ఞాపనము చేయుటకు నిరంతరము జీవించు చున్నాడు గనుక వారిని సంపూర్ణముగా రక్షించుటకు శక్తిమంతుడై యున్నాడు” (హెబ్రీ 7:25).

**11. వాగ్దానము చేయబడిన ఆయన రెండవ రాకడ:** ఆయన పరమునకారోహణమగుచుండగా దూతలు, “గలిలయ మనుష్యులారా, మీరెందుకు నిలిచి ఆకాశము వైపు చూచుచున్నారు? మీ యొద్ద నుండి పరలోకమునకు చేర్చుకొనబడిన యీ యేసే ఏ రీతిగా పరలోకమునకు వెళు ్లట మీరు చూచితిరో ఆ రీతిగానే ఆయన తిరిగి వచ్చునని వారిలో (అపొస్తలులతో) చెప్పెను” (అపొ.కా. 1:11). “ఆర్భాటముతోను, ప్రధాన దూత శబ్దముతోను దేవుని బూరతోను పరలోకము నుండి ప్రభువు దిగి వచ్చును. క్రీస్తు నందుండి మృతులైన వారు మొదట లేతురు. ఆ మీదట సజీవులమై నిలిచి యుండు మనము వారితో కూడ ప్రభువును ఎదుర్కొను టకు ఆకాశమండలమునకు మేఘము ల మీద కొనిపోబడుదుము. కాగా మనము సదాకాలము ప్రభువుతో కూడ ఉందుము” (1థెస్స4:16,17).

**12. నీతిగల ఆయన తీర్పు :** ''తన మహిమతో మనుష్య కుమారుడును, ఆయనతో కూడ సమస్త దూతలును వచ్చునప్పుడు ఆయన తన మహిమగల సింహాసనము మీద ఆసీనుడై యుండును. అప్పుడు సమస్త జనులు ఆయన యెదుట పోగుచేయ బడుదురు: గొల్లవాడు మేకల నుండి గొర్రెలను తేరుపరచునట్లు ఆయన వారిని వేరుపరచి తన కుడివైపున గొర్రెలను, ఎడమవైపున మేకలను నిలువ బెట్టును.... వీరు నిత్య శిక్షకు, నీతిమంతులు నిత్య జీవమునకు పోవుదురు” (మత్తయి 35:31-46). దేవుడు ''తాను నియమించిన

మనుష్యుని చేత భూలోకమునకు తీర్పు తీర్చబోయెడి యొక దినమును నిర్ధయించి యున్నాడు. మృతులలో నుండి ఆయనను లేపినందున దీని నమ్ముటకు అందరికి ఆధారము కలుగజేసి యున్నాడు" (అపో.కా. 17:31).

ప్రతి క్రైస్తవుడు క్రీస్తు యొక్క కధనమును ఎరిగి యితరులకు చెప్పగలడు, వాటిని చక్కటి ప్రసంగ ముగా తయారు చేసికొని తన స్థానిక సంఘములో బోధించాలి. కొంత శ్రద్ధ, కొంత పఠనము, ప్రయత్నము కావాలి. యేసుక్రీస్తు యొక్క వాడబారని ప్రేమను, ఆయన తన ప్రజలకు కలుగజేసిన గొప్ప దీవెనలు తెలిసి కోవాలి, తెలియజేయాలి!!.

**–హ్యూపుల్‌ఫర్డ్**

# యేసు ప్రజలను ఆశ్చర్య పరచును

"అతడు తృణీకరింపబడిన వాడును ఆయెను. మనుష్యుల వలన విసర్జింపబడిన వాడును వ్యసనా క్రాంతుడు గాను వ్యాధిననుభవించిన వాడుగాను మనుష్యులు చూడనొల్లరి వానిగా ఉండెను. అతడు తృణీకరింప బడినవాడు గనుక మనమతని ఎన్నక చేయకపోతిమి" (యెషయా 3:2).

దేవుని కుమారుడు గొప్ప ఆర్భాటముతో ఈలోకములో ప్రవేశించునని అంతరు తలంచారు. మనుష్యుల యెదుటకాదు గాని ఆయన దేవుని యెదుట పెరిగారు. సులభము గా పెరికి వేయగల లేత మొకంప్ప వలె ఆయన పెరిగారు. లేదా ఎండకు ఎండిపోవుననే రీతిగా ఆయన పెరిగారు. ఏవ్విధమైన ఆర్భాటము లేకుండా ఆయన పెరిగారు. ఆయన సాధారణముగానే పెరిగినందున యూదులు ఆయనను ఎన్నిక చేయలేదు. ఆయన రూపురేఖలు యెషయా 53లో మనకు వర్ణించ బడినది.

తన్నుతాను తగ్గించుకొని మనుష్యరూపిగా ఈలోకములో అవతరించినందున ఆయన ఎన్నిక లేనివాడాయెను (ఫిలిప్పీ 2:5-8). ఆయన తన్నుతానే రిక్తునిగా జేసికొని అవతరించారు. ఆయన ఈ లోకములో ఉద్భవించిన రీతి, ఆయన ప్రవర్తన



వగయిరాలు యూదులు ఎదురుచూచే మెస్సీయతో వారికి సరి పోలేదు; అందువలన వారాయనను పరిగణించ నేలేదు. ఆయన ఉద్భాటన గంభీరము గాను, ఘనమైనదిగాను ఉండునని వారు తలంచారు. ఆయన దావీదు కుమారుడై లోకములోని ఘనులైన వారికి కలుగు పేరు కలిగి యుండునని తలంచారు (2 సమూ7 :9). ఇంత ఘనతవహించిన కుటుంబములో నుండియే యేసు ఉద్భంచు నాటికి వారికేమియును లేదు. ఆయనకు తండ్రిగా యున్న యోసేపు బీదవాడైన వడ్రంగివాడు. ఆయన మిత్రులందరు ఇంచుమించు జాలరులే. యెషయా చెప్పినట్లు ఆయన ఎండిన భూమిలో మొలిచిన మొక్క వలె యుండెను. గలతీయలోని కడుబీద కుటుంబములో ఆయన జన్మించారు. మరియు ఫలానా ఊరి నుండి మంచిదే దైనా రాగలదా? యేసే ఊరిలో నజరేతులో ఆయన పెరిగారు (యోహాను 1:46).

ఆయన అసాధారణమైన అందము గలవాడై యుండునని అందరు తలంచారు. ఆయన ముఖము ఆకారము కనువిందుగా నుండి గుండె కొట్టుకొన జేయునని ఊహించు కొన్నారు. మోషే జన్మించినప్పుడతడు అందగాడే (నిర్గమ 2:2). దావీదు కూడ రూపసియే (1 సమూయేలు 16:12). గాని మన ప్రభువులో అట్టిది చెప్పుకొన దగిన యేమీలేదు. అయితే ఆయన వికలాంగుడు కాదు, అంగహీనుడు కాదు. గాని ఆకారములో విశేష మేమియు లేదు, నరావతారమెత్తిన దేవునిలో ఇవన్నీ ఊహజనితములే.

ఆయన జీవితమంతా సరదాగా సంతోషంగా కొనసాగునని తలంచుట జరిగినది. మనుష్య కుమారులను భవించు భోగభాగ్యాలను ఆయన అనుభవించునని తలంచారు. అది అట్లంటే ఆయన వ్యసనా క్రాంతుడు గాను వ్యాధిననుభవించిన వాడుగాను" దర్శనమిచ్చారు (యెషయా 53:3). ఆగన ఆఖరి దృశ్యము దు:ఖ కరము మాత్రమేకాదు ఆయన జీవిత మంతయు ఎక్కువ మట్టుకు లేమిలోనే గడిపారు (మత్తయి 8:20). దాతలు ఇచ్చిన ద్రవ్యము పై ఆయన జీవించెను, తలరాల్చుటకైనను ఆయనకు స్థలము లేకుండెను,

పాపాత్ములు ఆయనకు వ్యతిరేకముగా చేసిన తిరస్కా మంతయు ఓర్చుకొని జీవించెను (హెబ్రీ 12:3). ఆయన గట్టిగా నవ్వినట్లు ఎక్కడా చదువము గాని ఆయన యేడ్చినట్లు మనకు తెలుసు (యోహాను 11:35). దు:ఖము ఆయన సమీప బంధువు ఏలయనగా యితరుల దు:ఖములో ఆయన పాలుపంచు కొనెను, వారి యెడల సానుభూతి కలిగి యుండెను. రూపాంతరములో సహా తన మరణ మును గూర్చి చర్చించెను, ఆయన విజయములో యెరూషలే మును గూర్చి ప్రలాపించెను, ఆశ్చర్యపరచే యేసు!

## పాపము యొక్క పర్యవసానము -2

పాపము యొక్క పర్యవసానము నెవడును తప్పించుకొనలేదు. మొదటి మానవుడు పాపము చేయగా ఈ లోకములోనికి మరణము ప్రవేశించెను. పాపపు పర్యవసానము కేవలము భౌతిక మరణము గాక, ఆత్మీయ మరణము, అనగా దేవుని నుండి వేరు చేయబడుటయని మనము గత పాఠములో గమనించి యుంటిమి. అంతే కాదు, పాపము మానవుని అపవాది యొక్క బానిసగా చేయును. పాపము యొక్క ప్రతిఫలమును లేక దాని వలన కలిగే శిక్షను నిజానికి తప్పించుకొన వాడెవడును లేడు.

మానవుడు పాపము చేయగా దాని పర్యవసానము మానవజాతి పైననే గాక పరలోకములో కూడ కనబడినది. మానవుని పాపము వలన పరలోకము కలతజెందెను. మానవుని పాపము ఒక రీతిగా దేవుని పరిశుద్ధతకు సవాలు ఆయెను. దేవుడు పాపియైన మానవుని ప్రేమించెను గాని అతని పాపమును తప్పకుండా ద్వేషించెను. భక్తుడైన యోహాను ఇట్లు వ్రాసెను : ''మనము దేవుని ప్రేమించితిమని కాదు, తానే మనలను ప్రేమించి మన పాపములకు ప్రాయశ్చిత్తమై యుండుటకు తన కుమారుని పంపెను; ఇందులో ప్రేమ యున్నది" (1 యోహాను 4:10). అయితే మానవుని ప్రేమించిన దేవుడు తన పరిశుద్ధతను నిరాకరించకుండా మానవుని పాపముల నెట్లు క్షమించ గలడు? ఆయన యొక్క పరిశుద్ధతను కోల్పోనకుండా పరిశుద్ధుడైన దేవుడు పాపములనెట్లు సహించగలడు?

పాపముయొక్క విమోచన క్రయ ధనమును ఎవరో ఒకరు లేదా ఏదో ఒకటి ఇయ్యకుండగ పరిశుద్ధుడైన దేవుడు పాపములను క్షమించలేడు. పరిశుద్ధుడైన దేవుడు మానవుని పాపములను తేలికగా, చులకనగా చూడలేడు, గాని దేవుని కుమారుడైన క్రీస్తు మానవుని పాపములకు ప్రాయశ్చిత్తమాయెను, ప్రాయశ్చిత్త ధనమును సంపూర్తిగ దేవునికి చెల్లించెను. ఈ సంగతిని పౌలు ఇట్లు చెప్పుచున్నాడు: "ఎందుకనగా మనమాయన యందు దేవుని నీతి అగునట్లు పాప మెరుగని ఆయనను మనకోసము పాపముగా చేసెను'' (2 కొరింథీ 5:21). ఇంకొక మాటలో దేవుడు నీతిమంతునిగా యుండి మానవుని పాపములను క్షమించు నిమిత్తము తన కుమారుని పాప ప్రాయశ్చిత్త బలిగా అర్పించెనన్న మాట. అందువలన కల్వరి సిలువ అటు దేవునికిని ఇటు మానవునికిని అతి ప్రాముఖ్యమాయెను. కల్వరి సిలువపై యేసు నీ కొరకు నా కొరకు మృతి బొందెను. మనము పాపము నుండి విడుదల పొందు నిమిత్తము అక్కడాయన తన ప్రశస్త రక్తమును చిందించెను.

యేసు సిలువమీద మరణించినప్పుడు ఆయన రక్తము, ఆయన మరణించక మందున్న ప్రజలు సరియైన బలుల నర్పించినయెడల వారి పాపములను క్షమించెను; అంతే కాకుండా క్రీస్తు యొక్క మరణము ఆయన సిలువకును, రెండవ రాకడను మధ్యనున్న ప్రజల పాపములను క్షమించు నిమిత్తము శక్తివంతమాయెను. ఈ సంగతిని పౌలు ఇట్లు వివరించెను: "కాబట్టి నమ్మువారు ఆయన కృపచేతనే, క్రీస్తు యేసు నందలి విమోచనము ద్వారా ఉచితముగా నితమంతులని తీర్చబడుచున్నారు. పూర్వము చేయబడిన పాపములను దేవుడు తన ఓరిమివలన ఉపేక్షించినందున ఆయన తన నీతిని కనుపరచవలెనని క్రీస్తుయేసు రక్తము నందలి విశ్వాసము ద్వారా ఆయనను కరుణాధారముగా బయలు పరచెను. దేవుడిప్పటి కాలమందు తన నీతిని

కనబరచు నిమిత్తము, తాను నీతిమంతుడును యేసు నందు విశ్వాసము గల వానిని నీతిమంతునిగా తీర్చువాడునై యుండుటకు ఆయన ఆలాగు చేసెను" (రోమా 3:24-26).

ఈలోక పాపములకు విమోచనముగా యేసుక్రీస్తు సిలువపై మరణించెను. యేసుక్రీస్తు రక్తము వలన పాపములు దేవుని దృష్టి నుండి కప్పబడెను. అయితే మానవుని పాపము దేవునికి సవాలుగా ఎట్లాయెనో ఆలోచించుము! నిత్యము నుండి సర్వశక్తిగల దేవునితో యుండి, తానై దేవుడై యున్న కుమారుడైన క్రీస్తు పరలోకానందమును, సుఖమును వదలి మానవుని పాపమువలన కలుగు వేదనను, బాధను, సిగ్గును అనుభవింప వలసి వచ్చెను (ఫిలిప్పీ 3:5-11). ''ఆయన దేవుని స్వరూపము కలిగిన వాడై యుండి, దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని యెంచుకొన లేదు గాని మనుష్యుల పోలికగా పుట్టి దాసుని స్వరూపము ధరించుకొని తన్ను తానే రిక్తునిగా చేసికొనెను. మరియు ఆయన ఆకారమందు మనుష్యుడుగా కనబడి మరణము పొందునంతగా విధేయత చూపినవాడై తన్ను తాను తగ్గించుకొనెను" (పిలిప్పీ 2:6-8).

ఆయన కుమారుడు సిలువ పై మరణించుచుండగా దేవుడు లక్ష్యము లేక యున్నాడనుకొనుచున్నారా? క్రీస్తే నీ కుమారుడైతే నీవు లక్ష్యము లేక యుందువా? మన రక్షకుడు మెత్తబడిన వానిగాను, బాధింపబడిన వానిగాను ఈ లోకమునకు వచ్చునని యెషయా ప్రవచించెను. క్రీస్తు దేవుని వలన ఎట్లు మొత్తబడెను? కల్వరి యొక్క ఘోరమైన శ్రమను సిగ్గును భరించుటకు దేవుడు తన కుమారుని అప్పగించెను. ఆయనను కల్వరి నుండి విడిపించుటకు 12 సేనా వ్యూహముల కంటె ఎక్కువమంది దూతలను పంపగలిగినను దేవుడు వారిని పంపక, తన కుమారుని రక్తదాహముగల జనసమూహమునకు అప్పగించెను. వారాయనను సిలువ మ్రానునకు మేకులతో దిగగొట్టిరి.

నిజముగా మానవుని పాపము



వలన పరలోకము సంక్షోభము చెందెను. ప్రతి మనుష్యుని కొరకు మరణమును రుచిచూచునట్లు దేవుని కుమారుడు పరలోక మహిమను విడనాడి ఈలోకమునకు నరావతారియై వచ్చెను (హెబ్రీ 2:9). మానవుని పాపమువలన పరలోకము ఇప్పటికింకను కలతజెంది యున్నది. గాని దేవుడు మన యెడల దీర్ఘ శాంతము కలిగియున్నట్లు బైబిలు మనకు బోధించుచున్నది. యెవడును నశింపవలెనని యిచ్ఛయింపక, అందరు మారుమనస్సు పొందవలెనని కోరచు దేవుడు మన యెడల దీర్ఘ శాంతము కలిగియున్నాడు అని 2 పేతురు 3:9 బోధించుచున్నది. దేవుడు దీర్ఘశాంతము గల దేవుడయితే ఆయన ఎక్కువ ఓరిమిని మన యెడల చూపుచున్నాడని, మనలను గూర్చి దు:ఖించుచున్నాడని దీనియర్థము. దీర్ఘశాంతమును గూర్చి మనము ఇంకా ఎక్కువ తెలిసికొనవలెనన్న, దేవుడు మన యెడల చూపు ప్రగాఢమైన ప్రేమకు, మనలను గూర్చి ఆయన చూపించే ఓరిమికి సన్నిహిత సంబంధ మున్నదని మనము గ్రహించవలెను. ఉదాహరణకు ఒక తల్లి తన కుమారుని ప్రేమించుచున్న యెడల ఆ కుమారుడు భక్తిహీనుడయితే అతనిని గూర్చిన ఆవేదన ఆమె హృదయములో ఎక్కువ యుండును. గాని ఆమె అతని ప్రేమింపని యెడల అతడు భక్తిహీనుడైనను ఆమెకు కించెత్తయిన చింతకూడ యుండదు.

పాపములోబడి నశించుచున్న ప్రజలను దేవుడు నిజముగా ప్రేమించుచున్నాడు (యోహాను 3:16). మానవుల యెడల ఆయనకున్న ప్రేమ గొప్పది గనుక, వారు మారుమనస్సు లేనివారయినప్పుడు ఆయన వేదన పడును. మానవులందరు రక్షింపబడవలెనని కోరుచున్న దేవుడు (1తిమో 2:4), యెవడును నశింపవలెనని యిచ్ఛయించని దేవుడు (2పేతురు 3:9). పురుషులు, స్త్రీలు కూడ ఆయన చూపు కరుణను లేక రక్షణను తిరస్కరించునపుడు నిజముగా వేదన పడును. దేవుని కరుణాకటాక్షములు గల హృదయమునకు నీ వెన్నడయినను బాధ కల్పించావా? నీవు పాపములో

జీవించుచుండినందున దేవునికి ఆవేదన కల్పించితివా? ఆలోచించు కొనుము.

నశించుచున్నవారి యెడల ఆయనకున్న ప్రేమను బట్టియు, ఆయన అమిత జ్ఞానమును బట్టియు పాపము యొక్క నిత్యఫలితముల నుండి తప్పించుకొను మార్గము నొక దానిని సంకల్పించి మానవులకు ఇచ్చి యున్నాడు. దేవుని యొక్క కృపను బట్టి అపరాధముల నుండియు, పాపపు శేషము నుండియు మానవులకు రక్షణ అనుగ్రహించబడి యున్నది.

దేవుని యొక్క వర్తమాన మొకటి యున్నది. దానినే మనము సువార్త యందుము. సువార్త అనగా మంచివార్త లేక వర్తమానము. ఈ సువార్తలో యోగ్యమైన మంచి మనస్సు గలవారికి దేవుడు ఈ దిగువ వాస్తవ ములను తెలియజేయు చున్నాడు : క్రీస్తు మన పాపముల నిమిత్తము మరణించెను, ఆయన సమాధి చేయ బడెను, మృతులలో నుండి తిరిగిలేచెను (1 కొరింధీ 15:1-3). దేవుని యొక్క కృపవలన క్రీస్తు యొక్క మరణము వలనను మానవులు రక్షింప బడవలె నంటే, రక్షింపబడుటకున్న షరతులను సువార్త తెలియజేయు చున్నది : రక్షింపబడుటకు ప్రజలు సువార్తను విని, విశ్వసించవలెను (రోమా 1:16). వారు రక్షింపబడు టకు సువార్తకు లోబడవలెను (2 థెస్స 1:7-9).

సువార్తకు విధేయులగుటకు క్రీస్తునందలి విశ్వాసులు తమ పాపము లను గూర్చి మారుమనస్సు పొంద వలెను. మరియు పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందవలెను (అపొ.కా. 2:38). సంతోషముతో దేవుని వాక్యము నంగీకరించి, మారు మనస్సుపొంది, బాప్తిస్మము పొందిన వారు దేవుని కృప వలన రక్షింపబడి ప్రభువుచే ఆయన సంఘములో చేర్చబడుదురు (అపొ.కా. 2:40, 47). నిజముగా వారి పాపములు కడిగివేయ బడెను (అపొ.కా. 22:16). క్షమించ బడెను (అపొ.కా. 2:38). తుడిచి వేయబడెను (అపొ.కా. 3:19). మరియు క్షమించబడెను (కొలస్స 1:14). దేవునికి విధేయత చూపుట ద్వారా ఆయన కృపచొప్పున రక్షింప



బడినవారు ప్రభువునకు నమ్మకముగా సేవ చేయుటద్వారా తమ నిత్య రక్షనను భద్రపరచు కొనగలరు (ఫిలిప్పీ 2:12; 2 పేతురు 1:5-19).

పాపము యొక్క జీతమును పొందే దినమొకటి తప్పక యున్నది. కాని క్రీస్తుద్వారా దేవుడనుగ్రహించు రక్షనను విధేయత చూపుట ద్వారా ఎవరైతే అంగీకరింతురో అట్టివారు పాపము యొక్క నిత్యఫలితాన్ని తప్పించు కొనగలరు. అట్టివారు నిత్య నరకములో ఘోరముగా యాతన పడుటకు బదులు పరలోకములో నిత్య సంతోషమును అనుభవింతురు. ఈ రెండింటిలో నీవు దేనిని ఎంచు కొందువు?

## ఆరాధన యొక్క అర్ధము

బైబిలులో వాడబడిన ఆరాధన యను పదమునకు పరిచర్య చేయుట, స్తుతించుట, ఘనపరుచుట పరిశుద్ధ తను ఆపాదించుడి యని అర్థము. అది అర్ధ రహితముగా యుండాలంటే ఆరాధనామూర్తి ఆదేశించిన విధముగా జ్ఞానము గలవాడు అయాక్రియలను చేయాలి.

**పరిచర్యద్వారా మనము ఆరాధింతుము :** పరిచర్య అను మాటకు సేవచేయుట, విధేయత కలిగి యుండుట, పనిచేయుట, కొని యాడుట, అను భావములున్నవి. దేవుని బిడ్డయైన వాడు సేవకుడని బైబిలు చిత్రీకరించుచున్నది. ప్రభువు అతని యజమాని. పౌలు తానొక దాసుడనని పదేపదే చెప్పుకొన్నాడు. "యేసుక్రీస్తు దాసుడను, అపొస్తలుడు గానుండుటకు పిలువబడినవాడునైన పౌలు" అని రోమా 1:1లో తన్ను గూర్చి పరిచయం చేసికొన్నాడు. పేతురు, యాకోబులు కూడా తమ్మును గూర్చి అట్లే చెప్పుకొన్నారు (2 పేతురు 1:1; యాకోబు 1:1). అట్లనుటలో వారి యొక్క ఉద్దేశ్యం యేమిటి? ఇప్పుడు వారు ప్రభువును సేవించు చున్నామని వారి భావన; తమ సమస్తాన్ని ఆయనకు సమర్పించారు. మనం కూడ అట్లే చేయాలి. పౌలు ఇట్లు హెచ్చరించాడు. ''ఇప్పుడు పాపము నుండి విమోచింపబడి దేవునికి దాసులైనందున పరిశుద్ధత కలుగటయే మీకు ఫలము. దాని అంతము నిత్యజీవము" (రోమా6:22).

దేవుడు కోరు నేన ఎట్టిదో ఎరుగు నిమిత్తము ఇప్పుడు కొన్ని లేఖన భాగములను గమనించుదము: ''యూదుల కుట్రల వలన నీకు శోధనలు సంభవించినను, కన్నీళ్లు విడు చుచు పూర్ణమైన వినయ భావముతో నేనేలాగున ప్రభువును సేవించు చుంటినో మీకే తెలియును" (అపొ.కా. 20:19). ''మీకున్న మేలైనవి దూషణ పాలు కానియ్యకుడి. దేవుని రాజ్యము భోజనమును పానమును కాదుగాని నీతియు సమాధానమును, పరిశుద్ధాత్మ యందలి ఆనందమునై యున్నది. ఈ విషయము నందు క్రీస్తు దాసుడైన వాడు దేవునికి ఇష్టుడును మనుష్యుల దృష్టికి యోగ్యుడై యున్నాడు" కాబట్టి సమాధానమును పరస్పర క్షేమాభివృద్ధి యు కలుగజేయువాటినే ఆసక్తితో అనుసరింతము" (రోమా 14:16–19). "ఆసక్తి విషయములో మాన్యులు కాక ఆత్మయందు తీవ్రతగలవారై ప్రభువును సేవించుడి'' (రోమా 12:11).

మన పరిచర్యను గూర్చి పౌలు ఇట్లు చెప్పుచున్నాడు : ''కాబట్టి సహోదరులారా పరిశుద్ధమును దేవునికి అనుకూలమైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించు కొనుడని దేవుని వాత్సల్యమును బట్టి మిమ్మును బతిమాలు కొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమైనది" (రోమా 12:1). "మనుష్యులకు చేసినట్టు గాక ప్రభువు చేసినట్లే యిష్టపూర్వకముగా చేయుడి" (ఎఫెసీ 6:7). తుయతైరలోని సంఘముతో ప్రభువు ఇట్లు చెప్పారు: ''నీ క్రియలను, నీప్రేమను, నీ విశ్వాసమును, నీ పరిచర్యను, నీ సహనమును నేనెరుగుదును. నీ మొదటి క్రియలకన్న నీ కడపటి క్రియలు మరి యెక్కువైనవని నేనెరుగుదును" (ప్రకటన 2:19).

ఆరాధన పరిచర్యను గూర్చి తరుచు మనం చెప్పుకొంటాము. యిది కరక్టే, ఏలయనగా మనం దేవుని సేవ చేయుచున్నాము. ఇంకొకమాటలో మన జీవితాలు దేవుని సేవలో వాడ బడుచున్నవి. ఈరీతిగా మనం ఆయనను ఆరాధించుచున్నాము. మనం ఆయనను సేవించకుండా, ఆదివారముననే గాని, మరి ఎప్పుడైన గాని ఎట్లు ఆరాధించగలము?

**2. మనము ప్రభువును స్తుతించుట ద్వారా ఆయనను ఆరాధింతుము :** పౌలు సీలాలు చెరసాలలో వేయబడినప్పుడు "మధ్య రాత్రివేళ పౌలును సీలయు దేవునికి ప్రార్థించుచు కీర్తనలు పాడుచుండిరి; ఖయిదీలు వినుచుండి" (అపొ.కా. 16: 25). మనము ఆయన మహిమను కీర్తి కలుగజేయవలెనని దేవుడు క్రీస్తునందు మనలను తన స్వాస్థ్యముగా ఏర్పరచె నని పౌలు ఎఫెసీ 1:12లో చెప్పి యున్నాడు. "కాబట్టి ఆయనద్వారా మనము దేవునికి ఎల్లప్పుడు స్తుతియాగము చేయుదము, అనగా ఆయన నామమును ఇప్పుకొనుచు జిహ్వాఫలము అర్పించుదము" (హెబ్రీ 13:15), "నశించిపోవు సువర్ణము అగ్నిపరీక్షల వలన శుద్ధపరచబడు చున్నదిగదా? దానికంటె అమూల్యమైన మీ విశ్వాసము ఈ శోధనలతో పరీక్షకు నిలిచినదై యేసుక్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీకు మెప్పును ఘనతయు కలుగటకు కారణమగును" అని పేతురు చెప్పు చున్నాడు (1 పేతరు 1:7). "ఒకడు బోధించిన యెడల దైవోక్తులను బోధించు నట్టు బోధింపవలెను, ఒకడు ఉపచార ము చేసిన యెడల దేవుడనుగ్రహించు సామర్థ్యమును పొంది చేయవలెను. ఇందువలన దేవుడు అన్నిటిలోను యేసుక్రీస్తు ద్వారా మహిమ పరచ బడును. యుగయుగములు మహిమయు ప్రభావమును ఆయనకుండును గాక, ఆమేన్" (1పేతరు 4:11).

మనం అన్ని విషయములలో క్రియలలోను గాని, మాటలలో గాని దేవుని మహిమ పరచవలెను. మరీ ముఖ్యముగా ప్రభువు దినములను ఆయనను ఆరాధించుటకు కూడినప్పుడు, ప్రభువు స్తుతించుటకు కూడుకొందుము. వాక్యపఠనము, ప్రార్థన, పాటలు, కానుకలు ద్వారా మనం ఆయనను కొనియాడుదుము.

**3. మనం ఆయనను ఘన పరుచుట ద్వారా ఆయునను అందింతుము :** యేసు ఇట్లు చెప్పారు "తండ్రిని ఘనపరచునట్లుగా అందరు కుమారుని ఘనపరచవలెనని తీర్పుతీర్చుటకు సర్వాధికారము కుమారునికి అప్పగించి యున్నాడు. కుమారుని ఘనపరచని వాడు తండ్రిని ఘనపరచడు" (యోహాను 5:23). "సకల యుగములలోను రాజై యుండి, అక్షయుడును, అదృశ్యుడనగు అద్వితీయ దేవునికి ఘనతయు, మహిమయు యుగ యుగములు కలుగును గాక, ఆమేన్" (1 తిమో

1:17).

మనలను రక్షించినవాడు ప్రభువే, దీవించువాడును ఆయనే. శ్రేష్టమైన జీవితమును గూర్చి ఆయన మనకు నిరీక్షణ యిచ్చును. గనుక ప్రభువుకే మనము ఘనత నీయాలి.

**4. మనం ఆయనను మహిమ పరుచుట ద్వారా ప్రభువును ఆరాధింతుము :** మహిమ పరుచుట అంటే ఘన పరుచుట, కీర్తించుట, కొనియాడుట, ఆరాధన యొక్క అర్థమే యిది. ఇందు విషయమై కొన్ని లేఖనములను గమనించుదము: మన ప్రభువైన యేసు క్రీస్తు తండ్రియైన దేవుని మహిమ పరచు నిమిత్తము, క్రీస్తుయేసు చిత్త ప్రకారము ఒకనితో ఒకడు మనస్సు కలిగినవారై యుండు నిమిత్తము ఓర్పునకును ఆదరణకును కర్తయగు దేవుడు మీకు అనుగ్రహించును గాక!" (రోమా 15:6). "మీరు మీ సొత్తుకారు, విలువపెట్టి కొనబడిన వారు గనుక మీ దేహముతో దేవుని మహిమపరచుడి" (1 కొరింథీ 6:20). "ఎవడైనను క్రైస్తవుడైనందుకు బాధ అనుభవించిన యెడల అతడు సిగ్గు పడక ఆపేరును బట్టియే దేవుని మహిమ పరచవలెను" (1పేతురు 4:16).

దేవునివైపే మన జీవితం సూచిస్తు యుండాలి. ఆయనను హెచ్చరించాలి, ఘనపరచాలి. ఆయన నామమును హెచ్చిస్తూ మహిమ పరచాలి. ఆయనతో పోలిస్తే మనం ఎందుకు పనికిరాము. ప్రతి ఆదివారము సంఘముగా కూడు కొనునప్పుడు మన దృష్టి, మనస్సు అంతా ఆయన వైపే కేంద్రీకృతమై యుండాలి. ఆరాధన అంతటిలోను ఆయనను మహిమపరచాలి.

**5. భయభక్తులు ప్రదర్శించుట ద్వారా మనం ప్రభువును ఆరాధింతుము:** దేవుడు మన సృష్టి కర్త, క్రీస్తు మన రక్షకుడు. మనం ఆయనను గౌరవించాలి. ఆయన మాటలకు లోబడాలి. ఆయన యెదుట మనం తగ్గించుకోవాలి. ఆయన యెదుట భయముతో కూడిన భక్తి కలిగి యుండాలి. "ఆయన నామము పరిశుద్ధమైనది, పూజింప తగినది" యని కీర్తనకారుడు ఎప్పుడో యున్నాడు (కీర్తన 111:9). అందువలన మనము నిశ్చలమైన రాజ్యమును పొంది దైవ కృప కలిగియుందము. ఆ కృప కలిగి వినయ భయభక్తులతో దేవునికి ప్రీతి కరమైన సేవచేయుదము ఏలయనగా



మన దేవుడు దహించు అగ్నియై యున్నాడు" (హెబ్రీ 12:28).

మనం దేవుని ప్రేమించి, తగ్గించుకొని, కృతజ్ఞతతో ఆయనకు లోబడినప్పుడే మన హృదయమును ఆయన ఎదుట కుమ్మరించగలము. ఆయనను ఆరాధించి కీర్తించగలము మరియు మాట చేతగాని, క్రియచేతగాని మీరేమి చేసినను ప్రభువైన యేసు ద్వారా తండ్రియైన దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచు సమస్తమును ఆయన పేరట చేయుడి" (కొలస్స 3:17).

కొందరు అలవాటును బట్టియే ఆరాధనకు వెళ్లుదురు. అలవాటు ప్రకారము ఆయన క్రియలు చేయుదురు గాని నిజానికి ఆరాధించరు. అట్లుగాక మనం ఆరాధన చేయునప్పుడెల్లా నిష్కపటముగా, మనస్పూర్తిగా, శుద్ధ హృదయముతో ఆరాధింతము. గ్రహించుకొని ఆరాధింతము. తద్వారా ఆశీర్వదించబడుదము గాక!

-జె.సి. ఛోట్

# క్రీస్తు యొక్క జననము

యేసుక్రీస్తు జననమును గూర్చిన సంగతులను మనము తెలిసికొనుట చాల ప్రాముఖ్యము. అది మన ఆత్మల రక్షణకు నిత్యజీవానికి సంబంధించిన సంఘటన.

నిజానికి యేసుక్రీస్తు ఈ లోకములో జన్మించక ముందునుండి జీవించుచున్నవాడు. "ఆదియందే దేవుడు భూమ్యాకాశములను సృజించెను" అని ఆది.కా. 1:1 చెప్పుచున్నది. ఇక్కడ దేవుడు అను పదముకు ఆదిమ హెబ్రీభాఫలో ఎలోహిమ్ అను పదము వాడబడెను. ఎలోహిమ్ ఒక బహు వచనము. దానిలో తండ్రి, కుమారుడు, హెబ్రీభాషలో ఎలోహిమ్ అను పదము వాడబడెను. ఎలోహిమ్ ఒక బహు వచనము. దానిలో తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్ముడు ఇమిడియుండి ఒకే దేవుడై యున్నారు. యోహాను సువార్త 1:1-3లో దీనినిదీనిని మనము చూడ గలము. "ఆది యందు వాక్యముండెను, వాక్యము దేవుని యొద్ద ఉండెను, వాక్యము దేవుడై యుండెను. ఆయన ఆదియందు దేవుని యొద్ద ఉండెను.సమస్తమును ఆయన మూల ముగా కలిగెను. కలిగియున్నదేదియు ఆయన

లేకుండా కలుగలేదు. ఆయన అదృశ్య దేవుని స్వరూపియై సర్వసృష్టికి ఆది సంభూతుడై యున్నాడు. ఏలయనగా ఆకాశమందున్నవియు, భూమియందు న్నవియు, సర్వమును ఆయనందు సృజింపబడెను. సర్వమును ఆయన ద్వారాను, ఆయన బట్టియు సృజింప బడెను'' (కొలస్స 1:15-17). "లోకము పుట్టకమునుపు నీ యొద్ద నాకు ఏ మహిమయుండెనో ఆ మహిమతో నన్ను ఇప్పుడు మహిమ పరచుము" అని యేసు ప్రార్ధించారు (యోహాను 17:5). అబ్రాహాము పుట్టక మునుపే నేనున్నానని ఆయన యూదులకు చెప్పెను గాని వారు గ్రహించుకొనలేక పోయిరి (యోహాను 8:58, ఫిలిప్పీ 2:6, హెబ్రీ 1:3 కూడా చదువుము).

రెండవదిగా సృష్టికర్త ఈ లోకములో జన్మించెను. ఆదాము హవ్వలు పాపముచేయగా దేవుడు సాతానుతో, "మరియు నీకును స్త్రీకిని, నీ సంతానమునకును ఆమె సంతానము నకు వైరము కలుగ జేసెదను. అది నిన్ను తలమీద కొట్టును, నీవు దానిని మడిమె మీద కొట్టుదరని" దేవుడు చెప్పెను (ఆది.కా.3:15). సాతాను తలచితుక గొట్టుటకు యేసు ఈ లోక మునకు రావలసి వచ్చెను. అందు వలన ఒక కన్యక గర్భము ద్వారా ఆయన ఈ లోకమందు జన్మించెను. అట్టు జరుగునని 700 సం॥లకు ముందే యెషయా ప్రవచించాడు. "ఆల కించుడి కన్యక గర్భవతియై కుమారుని కని అతనికి ఇమ్మానుయేలనుపేరు పెట్టును'' (యెషయా 7:14). ''ఏలయనగా మనకు కుమారుడు అనుగ్రహింపబడెను. ఆయన భుజము మీద రాజ్యభారముండును. ఆశ్చర్య కరుడు, ఆలోచనకర్త, బలవంతుడైన దేవుడు, నిత్యడగుతండ్రి, సమాధాన కర్తయగు అధిపతియని ఆయనకు పేరు పెట్టబడును" అని యెషయా మరల ప్రవచించాడు (యెషయా 9:6). కన్యయైన మరియ యొద్దకు దేవుని దూతయగు గబ్రియేలు వచ్చి "మరియా భయపడకుము, నీవు దేవుని వలన కృప పొందితివి. నీవు గర్భము ధరించి కుమారునికని ఆయనకు యేసు అను పేరు పెట్టుదురు" అని చెప్పెను (లూకా 1:26-35).

మూడవదిగా యేసు యొక్క జననముఏ ప్రవచనముల ప్రాకరం సంభవించెను (లూకా 2:6-20; మత్తయి 1:16-25) ఈ వచనముల ద్వారా దిగువ సంగతులను గమనించ



గలరు. యేసు జన్మించెను (మత్తయి 1:18; 25, లూకా 2:7). ఆయన కన్యకు జన్మించెను (మత్తయి1:23, 25; లూకా 1:34). ఆమె పేరు మరియ (మత్తయి1:18). ప్రవచన ముల ప్రకారము ఆయన జన్మించెను (మత్తయి1:22). ఆయన కుమారుడు (మత్తయి1:25, లూకా 2:7, మత్తయి 2:11-15; హోషేయ 11:1). దావీదు పట్టణమైన యూదా బత్లేహేములో ఆయన జన్మించెను (లూకా 2:4, 11,15, మీకా 5:2). ఆయన పశువుల తొట్టెలో పరుండబెట్ట బడెను (లూకా 2:7). ఆయన మరియ యొక్క ప్రధమ సంతానము (లూకా 2:7). చెప్పబడినదిరీతిగానే ఆయనకు యేసు అను పేరు పెట్టబడెను (లూకా 1:3; మత్తయి 1:21). యేసు ఇమ్మాను యేలు అనగా దేవుడు మనకు తోడై యున్నాడు (మత్తయి1:23)). యోసేపు ఆయన 'తండ్రి' యని భావించబడెను. గాని నిజానికి దేవుడు ఆయన తండ్రి (లూకా 1:35, మత్తయి 1:18, 28). రాజైన హేరోదు కాలములో ఆయన జన్మించెను (మత్తయి 2:1). ఆయన జన్మించిన సంవత్సరము, మాసము, తేదీ తెలియ జేయబడలేదు. మత శాఖలు చేసే క్రీస్తు జన్మదినము మాత్రము అదికాదు!

నాల్గవదిగా యేసు యొక్క జననము గొర్రెల కాపరులకు, దూత ద్వారా ముందు తెలియజేయబడెను (లూకా2:8-15). తన ప్రజలను వారి పాపముల నుండి రక్షించుటకు యేసు జన్మించెను (లూకా2:11, మత్తయి 1:21). అనేక వందల సం॥లకు ముందు నుండే చేయబడిన ప్రవచన ముల నెరవేర్చే ఆయన జననము.

ఐదవదిగా కన్యకు జన్మించిన ఈ కుమారుడు పలు విధములుగా మనకు వర్ణించబడెను. ఆయన యేసు అని, ఇమ్మాను యేలు అని పిలువ బడెను (మత్తయి 1:21-25, యెషయా 7:14, 1తిమోతి 3:16). ఆయన సర్వోన్నతుని కుమారుడు (లూకా 1:32) దేవుని కుమారుడు(హోషయా 1:1,6,11, మత్తయి 1:15). మనుష్య కుమారుడు (మత్తయి11:19). అల్ఫా, ఏమేగ (ప్రక 1:8). క్రీస్తు (మత్తయి 2:4). జీవవాక్యము (1యోహాను 1:1-3, 1యోహాను 1:1, 5:7). దేవుని గొర్రెపిల్ల (యోహాను 1:29, ప్రకటన 5:6, 12, 13) మంచి ఇగొర్రెల కాపరి (1పేతురు 5:4, యోహాను 10:14). రక్షకుడు (లూకా 2:11), ప్రభువు, అభిషక్తుడు- మెస్సీయ (యోహాను 1:41), నజరేయుడు (మత్తయి2:23),